విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 07, ఫిబ్రవరి 2024

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజా ప్రతినిధులను నిలదీసిన మహిళలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని లాలు స్వామి గుడి సమీపంలో తాగినీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంతానికి చెందిన మహిళలు మంగళవారం సర్పంచ్ మీనుగా లలితను ఆ ప్రాంత అవార్డు సభ్యులను నిలదీశారు.లాలు స్వామి గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడానికి అక్కడికి వెళ్లిన ప్రజా ప్రతినిధులను మహిళలు కలిసి వాళ్ళు పడుతున్న బాధలను వివరించారు. పది రోజులకి ఒకసారి కూడా తాగునీరు సరఫరా కావడం లేదని తాగునీరు లేకపోతే ఎలా వారు ప్రశ్నించారు.దీనికి స్పందించిన సర్పంచ్ లలిత, వైసిపి నాయకులు బసవరాజు మాట్లాడుతూ తాగునీటి సరఫరా కార్మికులు సమ్మెలో ఉన్నందున నీటి విడుదల లో ఆలస్యం జరుగుతోందని.తాగునీటి శాశ్వత పరిష్కారానికి అన్నిచర్యలు తీసుకుంటామన్నారు. రెండు రోజుల్లోనే బోరు వేసి సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై సమాచారం ఇవ్వండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని వివిధ గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారాన్ని మా దృష్టికి ఇవ్వాలని ఎస్సై శ్రీనివాసులు టిడిపి నాయకులతో అన్నారు. బొమ్మనహాల్ ఎస్ ఐ గా శ్రీనివాసులు గత కొద్ది రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ కొండాపురం కేశవరెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారిపై మా దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ అన్నారు. మట్కా, పేకాట జూదాలు జరిగితే సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో అందరూ సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి బలరాం తదితరులు ఉన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పామిడి: 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ ల బదిలీలలో భాగంగా ప్రభుత్వం చంద్రశేఖర్ నాయక్ పామిడి తహసిల్దార్ గా నియమించింది. సోమవారం సాయంత్రం ఆయన గుంతకల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ కి జాయినింగ్ రిపోర్టు అందజేసి మంగళవారం పామిడి రెవెన్యూ కార్యాలయంలో విధులకు హాజరైనారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను స్థానిక మండల డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖ సిబ్బందితో పాటు ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన కుల ఆదాయ ధ్రువపత్రాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.అన్ని శాఖల ఉద్యోగులతో సమన్వయంతో పనిచేస్తానని, ప్రతి ఒక్కరూ విధులలో తనకు సహాయ, సహకారాలు అందించాలన్నారు.

తాహాసిల్దార్ గా రామాంజనమ్మ బాధ్యతలు

విశాలాంధ్ర-బొమ్మనహల్ : మండల తాహాసిల్దార్‌గా రామాంజనమ్మ మంగళ వారం బాధ్యతలు తీసుకుంది. సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అధికారులను బదిలీలు జరిగాయి. ఇక్కడ తాహాసిల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివా సులు అన్నమయ్య జిల్లాకు బదిలీ కావడంతో కర్నూలు జిల్లాలోని కలెక్టరేటర్‌లో పనిచేస్తున్న రామాంజనమ్మ బదిలీపై బొమ్మనహల్ తాహాసిల్దారుగా బాధ్యతలు తీసుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ తాహాసిల్దార్ సుజాత, ఆర్ఐ బాలకృష్ణ, విఆర్ఓ సంఘం అధ్యక్షురాలు సుజాత తదితరులు స్వాగతం పలికారు.మండలంలోని వివిధ శాఖ అధికారులు తహాసిల్దార్ రామాంజి నమ్మను కలిసి సన్మానించారు.

బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీనే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : బీసీలను అన్ని విధాల ఆదుకుని పెద్దపీట వేసింది నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం జయహో బీసీ కార్యక్రమాన్ని బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ర్యాలీ నిర్వహించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలను అన్ని విధాల ఆదుకున్నది వాస్తవం కాదా, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక పార్టీ టిడిపి నేనని బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసిపి బీసీలపై దాడులు అణిచివేత ధోరణి చేసిందన్నారు. బీసీ ఓట్లతో వచ్చే ఎన్నికల్లో వైసీపీని తగిన బుద్ధి చెప్పి అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

7వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-శింగనమల: ఫిబ్రవరి 8వ తేదీన ఆల్ ఇండియా ప్రజా సేన హక్కుల పోరాట సమితి 7 వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఆధ్వర్యంలో విడుదల చేశారు,ఫిబ్రవరి 8న జరిగే ఏడవ వార్షికో త్సవం వేడుకల కార్యక్రమానికి విచ్చేయుచున్న వారందరికీ ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివభోజన సదుపాయం కలిపిస్తామని తెలిపారు, అదేవిధంగా ప్రజా హక్కుల పోరాట సమితి వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నల్లి తెగులు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఉరవకొండ: మిరప పంటకు సోగిన నల్లి తెగులు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఆర్సీ హెడ్ మద్దిలేటి సూచించారు. మంగళ వారం విడపనకల్లు మండల కేంద్రంలోని కే.తిప్పేస్వామి సాగుచేసిన మిరప పంట పొలాన్ని సందర్శించి,పరిశీలించారు. రైతు అడిగిన ప్రశ్నకు సమాధానంగా నల్లి నివారణకు ఎకరాకి కాంటాక్ట్ ప్లస్ 400 మిల్లీలీటర్లు,నేటివో 160 గ్రాములు, అమిస్టార్ టాప్ 200 మిల్లీలీటర్లు చొప్పున సూచించిన మూడు మందులను వారానికి ఒకసారి మార్చి మార్చి పిచికారి చేయాలని సూచించారు.ఈ విధంగా చేస్తే నల్లిని పూర్తిస్థాయిలో నివారించగలమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం వర్షాభావ పరిస్థితులవల్ల వాతావరణంలో వేడి వల్ల మిరప పంటకు పురుగు తెగుళ్ల ఎక్కువగా సోకిందన్నారు. ఏవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాకి తరలిరండి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఈ బడ్జెట్ సమావేశాల్లో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ ఆఫీస్ లో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు, సిపిఐ నాయకులు తిమ్మరాయుడు తదితరులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బీమా ఇవ్వాలని, ఆహార పంటలకు ఎకరాకు 30000 వేలు పంట నష్ట పరిహారం చెల్లించాలని, వాణిజ్య పంటలకు 60000 వేలు, ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్ట పరిహారం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను నిలవన వంచన కు గురిచేసిందని, జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడినప్పటికీ, కరువు మండలాలు ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని, ఇంతవరకు కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం తక్షణం రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఈ నెల 8న రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు : శాసనసభబడ్జెట్ సమావేశాలలో 2లక్షల రూపాయల ఋణ మాఫీ,స్కేల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారము పంట నష్ట పరిహరము ప్రకటించలని అనంతపు రము జిల్లా సమితి అద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సనప నీళ్ల పాల రామకృష్ణ అనంతజిల్లా కరువు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ రోజు నుండి ఏపి శాసన సభ సమావేశాలు జరుగుతున్న సంధ ర్భంగా జిల్లారైతులకు 2లక్షల రూపాయలు ఋణమాఫీ మొత్తాన్ని ఓకేసారి ప్రకటిం చాలని,స్కేల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారము వంటనష్ట పరిహరము శాసనసభా బడ్జెట్ వేదికగా ప్రకటింటించాలని, జిల్లారైతులు చాలామంది పంటలు సాగుచేసి నష్టపోతున్నందున ఆత్మహ త్యలు చేసుకుం టున్నారు వారికుటుంబాలు మీద భారం పడుతోంది అన్నారు. జిల్లా రైతులకు ఋణమాఫీ తక్షణమే బడ్జెట్ సమావేశాలలో రెండులక్షల రూపాయలు ఋణమా ఫీని ప్రకటించాలి. అహరవంట లకు,30 వేలు,వాణిజ్య వంటలకు,ఏకరాకు 60వేలు, ఉద్యానపం టలకు ఏకరాకు లక్షరూపాయలు పంట నష్ట పరిహరము అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు భారీగా నష్టపోతు న్నారు.శాసనసభ బడ్జెట్సమావేశాలలో కౌలు రైతు సంఘం బడ్జెట్లో డిమాండ్లను నేరవేర్చ కుంటే ఈనెల 8వ తారీఖున కలెక్టర్యా లయము దగ్గర మహధర్నా కార్యక్రమము నిర్వహిస్తాము అని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి బందారు శివ,రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, నారాయణ, హనుమన్న లక్ష్మీనారాయణ, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జే రాజారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వై.బి.దేవి కి మంగళ వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలని ఆశలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి విధానం పై మండిపడ్డారు. ఆశాలపై అధికార వేధింపులు నియంత్రించి సంబంధం లేని పనులను ఆశలతో చేయించకూడదన్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా టీబి,లెప్రసీ బకాయిలు వెంటనే చెల్లించి ఆశలకు నాణ్యమైన యూనిఫామ్ లు అందించాలన్నారు.ఆశ వర్కర్లకు పని భారం ఎక్కువై అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఒకవైపు రాజకీయ వేధింపులు, మరోవైపు

అధికారుల ఆన్లైన్ అప్లోడ్లు, రికార్డులు రాయడం, ఒకే పనిని రెండుసార్లు చేయవలసి వస్తోందనివిరుచుకుపడ్డారు. నాణ్యతలేని సెల్ ఫోన్ల వల్ల నెట్వర్క్అందక అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే సెలవులు మంజూరు చేసి వేతనం తో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగరప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: ఆశ వర్కర్ల సమస్యలు పరిస్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగిస్తామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన తెలిపి

మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ,చిట్టి,వరలక్ష్మి,పద్మా,సుశీలమ్మ పాల్గొన్నారు.

ఉరవకొండ : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గుంతకల్లు మండలం నాగసముద్రం,వజ్రకరూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు ఏఐటీయూసీ జిల్లా ఉప కార్యదర్శి ఏ. మల్లికార్జున, ఆశా వర్కర్ల జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగవేణి సంఘీభావం తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాధవి, ప్రభావతి, కళావతి సుజాత,శాంతమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

ఏపీఐఐసీ చైర్మన్, సమన్వయకర్త గోవిందరెడ్డి

విశాలాంధ్ర-కనేకల్లు: కనేకల్లు మండల వై.యస్. ఆర్ సీపీ పార్టీ శ్రేణుల, కుటుంబ సభ్యులతో, గ్రామ వాలంటీర్లు లతో సమీక్ష సమావేశం. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 11 తేదీన అనంతపురంలో సిద్ధం సభను విజయవంతం చేయాలని రాయదుర్గం నియోజకవర్గ సమన్వ యకర్త మెట్టు గోవింద రెడ్డి కార్యకర్తలకు భారీ ఎత్తున జనాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కణేకల్ మండల కేంద్రంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్ లో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి వై. యస్. ఆర్ సీపీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నా మీద నమ్మకంతోనాకు నియోజవర్గం ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. వై.యస్.ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని

ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అత్యధిక మెజార్టీతో తో నన్ను గెలిపించాలని కోరారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు సిద్ధం సభకు వెళ్లెందుకు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి వై.యస్.ఆర్ సీపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు గౌనీ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి పద్మావతి, ఎంపీపీ సంధ్య. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, కన్వీనర్ ఆలూరు చిక్కన్న, నాయకులు కేశవరెడ్డి, జయరాం రెడ్డి, రఫ్, ఆర్కే బద్రీనాథ్, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి,మారేపల్లి మారెన్న,ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి,పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని గాంధీ బజార్, లాల్ స్వామి గుడి ప్రాంతాల్లో వద్ద రూ.25 లక్షలతో నిధులతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్ల పనులకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఆయన రూపొందించి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటి వరకు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు పంచాయతీ, మండల నిధులతో పాటు గడప గడప, ఇతర నిధుల ద్వారా రూ.10 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఎంపీపీ నరసింహులు, జడ్పిటిసి సభ్యులు

పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప వార్డు సభ్యులు ఓబులమ్మ, పద్మావతి, ఎంపిటిసి ప్రసాద్, కో అప్షన్ పామిడి సలీమ్, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, నాయకులు బసవరాజు,సాధు కుల్లాయిస్వామి,ఎంసి నాగభూషణం,పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - శింగనమల : సంక్షేమ సారథి వైయస్ జగనన్న ను ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ లు ప్రజలను కోరారు. గార్లదిన్నె మండలం కోటంక,మర్తాడు,బూదేడు,క్రిష్టాపురం, సంజీవపురం,

యర్రగుంట్ల,ముకుందా పురం,పెనకచెర్లడ్యాం,పెనకచెర్ల,పి.కొత్తపల్లి, కొప్పలకొం డ,కమలాపురం,తాండా, కేశవాపురం,ముంటిమడగు,యం.కొత్తూరు, యం.కొత్త పల్లి, రామదా సుపేట, గ్రామాల్లో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి పర్యటించారు. వైఎస్ఆర్సిపి నాయకుల ఇళ్లకు వెళ్లి జగనన్న దీవెనలతో నియోజకవర్గ సమన్వయకర్త బాధ్యత అప్పగించారని మీ అందరి ఆశీర్వాదం కావాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరినీ సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాల కోసం ఏర్పాట్లు చేపట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాల కోసం ఈనెల 10వ తేదీలోపు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం గుత్తి మండలంలోని సేవాగడ్ లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యుఓ మాట్లాడుతూ గుత్తి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ సేవాగడ్‌లో ఈనెల 13,14,15వ తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో

పనిచేసి జయంతి మహోత్సవాలకు వచ్చే ముఖ్య అతిథులకు, ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ సభ్యులు కేశవనాయక్, జగన్నాథ రావు, రవీంద్ర నాయక్, సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మరియు టిటిడి బోర్డు సభ్యుడు అశ్వత్తనాయక్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్ డిఈలు, పోలీస్, ఫైర్, మెడికల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ఇద్దరు వ్యక్తులు అరెస్టు 30 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రం కుంట వీధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై యాడికి సిఐ నాగార్జున రెడ్డి దాడి చేసి ఒగేటి శ్రీరంగ,బుసిగాళ్ల బాలక్రిష్ణ,లను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 30 మద్యం బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సాంబ శివ రావు, కానిస్టేబుల్ లు పవన్ కుమార్ రెడ్డి, శివ శంకర్‌లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్:మండల పరిధిలోని హనుమాపురం గ్రామానికి చెందిన పరుశప్ప అనే వ్యక్తి అక్రమంగా మద్యంను విక్రయిస్తున్నాడన్న సమాచారం రావడంతో గ్రామంలో మంగళవారం దాడులు నిర్వహించి పరుశప్ప ఇంటి ముందు ఉన్న 26టెట్రా(90ఎంఎల్) ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని ఆయన తెలిపారు.

ఎంసీఏ, ఎంబీఏ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జెఎన్‌టీయుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవి ద్యాలయం డిశంబర్, జనవరి నెలలలో నిర్వహించిన ఎంసీఏ మూడవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ పలితాలు, ఎంసీఏ మూడవ సెమిస్టర్ (ఆర్20), (ఆర్17), నాలుగవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్17), ఐదవ సెమిస్టర్ (ఆర్ 17) సప్లిమెంటరీ పలితాలు, ఎంబీఏ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ పలితాలు,మూడవ సెమిస్టర్ (ఆర్ 17), నాలుగవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి , కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాలను జెఎన్టియు వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

బీసీవై పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుట్లూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నందు శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మీసాల నారాయణస్వామి ఆధ్వర్యంలో బీసీవై పార్టీ క్యాలెండరు ను అవిస్కరించడం జరిగినది ఈ సందర్భంగా మీసాల నారాయణస్వామి మాట్లాడుతూ బీసీవై పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని 2024 ఎలక్షన్ లో బిసివై పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపిచ్చి రామచంద్ర యాదవ్ ను ముఖ్యమంత్రిని చేసుకొని పెత్తందారుల నుంచి విముక్తి పొందుదామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుబ్బారాయుడు లక్ష్మి నారాయణ రెడ్డి మనోహర్ నాయుడు కంబగిరి గంగాధర పుల్లయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్ గా మల్లికార్జున స్వామి

విశాలాంధ్ర - పుట్లూరు : పుట్లూరు మండల నూతన తహశీల్దార్ గా మల్లికార్జున స్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకి ఎప్పటికీ అందుబాటులో ఉంటూ తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

మహిళ హత్య కేసును 3 రోజుల్లో చేధించిన పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఏలాంటి ఆధారాలు లేని మహిళా హత్య కేసును సింగనమల సర్కిల్ పోలీసులు ఛేదించినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఆర్ విజయ్ భాస్కర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వెంకటరమణ ఈనెల 3 వ తేదీ నార్పల పోలీసు స్టేషన్ కు వెళ్లాడు.తన చెల్లెలయిన లక్ష్మీనారాయణమ్మ బండ్లపల్లి పప్పూరు గ్రామంలో ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి కనిపించడం లేదని చెబుతుండగానే... బండ్లపల్లి పప్పూరు గ్రామం నుండి లక్ష్మీనారాయణమ్మను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి అరటి తోటలో పూడ్చిపెట్టినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు సదరు అరటి తోటలోకి వెళ్లి శవాన్ని వెలికి తీసి పరిశీలించగా లక్ష్మీనారాయణమ్మగా బంధువులు గుర్తించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన లక్ష్మీనారాయణమ్మ చింతకాయల కోసం రామ నాయుడు అరటి తోటపక్కన ఉన్న చింత చెట్టు దగ్గరికి వెళ్లిందని... గుర్తు తెలియని దుండగులు హత్య చేసి అరటి తోటలో పూడ్చిపెట్టి వెళ్లి

ఉండవచ్చని వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్పల పోలీస్ స్టేషన్లో హత్య కేసుగా నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసును త్వరితగతిన ఛేదించాలని జిల్లా ఎస్పీ శ్రీ కేకేన్ అన్బురాజన్ ఆదేశాలు జారి చేశారు. జిల్లా అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో అనంతపురం రూరల్ డిఎస్పి బి. వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో శింగనమల సిఐ వి శ్రీధర్, బుక్కరాయసముద్రం సీఐ వెంకటేశ్వర్లు, నార్పల ఎస్సై ఎన్ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ హత్య కేసును మూడు రోజుల్లోనే చేదించి నిందితుడు చల్లా నరేంద్ర వయసు 29 సం.లు, బండ్లపల్లి పప్పూరు గ్రామం, నార్పల మండలం పప్పూరు గ్రామంలో అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఫిబ్రవరి ఒకటో తారీఖున నరేంద్ర అరటి తోటలోకి చనిపోయిన వ్యక్తి లక్ష్మీనారాయణమ్మ చింతకాయలు ఏరుకోవడానికి వెళ్లింది. ఆ సమయంలో చుట్టుప్రక్కల ఎవరూ లేనిది గమనించిన నరేంద్ర ఆమె మెడలో ధరించిన బంగారు గొలుసును లాగడానికి ప్రయత్నం చేశాడు. ఆసందర్భంగా ఆమె గట్టిగా కేకలు వేయగా చల్లా నరేంద్ర అందుబాటులో ఉన్న పదునైన రాయిని తీసుకొని ఆమె తలపై బలంగా కొట్టి ఆమెను చంపాడు. ఆమె ధరించిన బంగారు గొలుసు, ఇత్తడి ఉంగరము, ఇత్తడి గాజు మరియు సెల్ ఫోను తీసుకొని ఎటువంటి ఆధారాలు లేకుండా చేయాలని ఉద్దేశంతో చనిపోయిన మహిళ మృతదేహాన్ని సుమారు 2 అడుగుల లోతు గుంత తీసి కప్పి పెట్టాడు. ఎలాంటి ఆధారాలు లేని ఈ హత్య కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన అనంతపురం రూరల్ డిఎస్పి బి.వెంకట శివారెడ్డిని, శింగనమల సీఐ శ్రీధర్, బుక్కరాయ సముద్రం వెంకటేశ్వర్లు, నార్పల ఎస్సై రాజశేఖర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 07, ఫిబ్రవరి 2024

16న గ్రామీణ భారత్ బంద్

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య

విశాలాంధ్ర - కదిరి : దేశవ్యాప్తంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షకుల వ్యతిరేక విధానా లకు, కార్మికుల హక్కుల కోసం, ఫిబ్రవరి 16న దేశవ్యా ప్తంగా కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బంద్ ను జయ ప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం సీపీఐ పార్టీ కార్యాల యలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం సమాన వేతనం ఇవ్వాలన్నారు. 4 లేబర్ కోడ్స్ తో పాటు, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చెయ్యాలని కోరారు. 2021లో విడుదల చేసిన 5 కనీస వేతనాలను గెజిట్ చేస్తూ అమలు చేయాలన్నారు.ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఈ పథకాన్ని పట్టణాలకు విస్తరిస్తూ పని దినాలు పెంచి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికుల కు సామాజిక భద్రత ప్రవేశపెట్టాలని కోరారు. నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చెయ్యాలని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబా టు ధర కల్పించాలని,నిత్యవసర ధరలు తగ్గించాలని, ఆహార వస్తువులపై, జీఎస్టీ ఎత్తివేయాలని, తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా సార్వత్రిక గ్రామీణ బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సాంస్కృతిక మండలి వారి సౌజన్యంతో అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం సంగీత విభావరి అనే కార్యక్రమాన్ని సభాధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, ముఖ్య అతిథి సోలిగాళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో ఆది వారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల కచేరి కార్యక్రమం అభిమానుల్ని ముగ్ధుల్ని చేసింది. వాక్యతగా హిందీ పండిట్ వేణుగోపాల్ వ్యవహరిచంద్ర తీరు అందరిని ఆకర్షింప చేసింది. గాయని గాయకులుగా డీజే ఆర్కెస్ట్రా-షఫీ, ఏఎస్ఐ- అనంతపురం శ్రీరాములు,పూజారి రామాంజనేయులు,లింగం వెంకటేశులు,పులిచెర్ల శ్రీనివా సులు,బండారు మురళి,సింగర్‌జ్యోతి- అనంతపురం, సింగర్ లక్ష్మీ చౌదరి- ధర్మవరం, వీరందరూ పాడిన పాటలు జ్ఞాపకం తెచ్చుకుంటూ వినోద సంతోషాన్ని పంచుకున్నారు. సత్రశాల ప్రసన్న కుమార్, సోలిగాళ్ల వెంకటేశులు, బాలం శ్రీనివాసులు, రంగనా నాగభూ షణము మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సాంస్కృ తిక మండలలో నిర్వహించుట సంతోషించదగ్గ విషయ మని,ప్రతి సంవత్సరము ఇటువంటి కార్యక్రమాలు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం నిర్వహించుట అభినందిం చదగ్గ విషయమని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశా రు. ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల్లో సింగర్ షఫీ పాడిన భైరవ దీపం సినిమాలోని శ్రీ తుంబర నారద అనే పాట ప్రేక్షకులను అబ్బురపరిచింది.దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంపట్ల ఎస్పీ బాలసు బ్రమణ్యం అభిమానులు, అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

వాహనం ఢీకొని చిరుతకు గాయాలు

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పరిసర ప్రాంతంలో ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ప్రాంతంలో జాతీయ రహదారి మీద రోడ్డు మీదికి వచ్చిన చిరుత పులికి గుర్తు తెలియని వాహనము ఢీకొనగా చిరుతపులికి తీవ్రంగా గాయాలయి వెంటనే కొంతమంది వ్యక్తులు అటవీశాఖ అధికారులకు పశు వైద్య అధికారులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి వచ్చి పులిని పరిశీలించగా పులి స్పృహ తప్పి పడిపోవడంతో దాన్ని మెరుగైన వైద్యం కోసం పుట్టపర్తి లోని కరుణ సొసైటీ జంతువుల ఆసుపత్రికి తరలించినట్లు పటవీశాఖ అధికారులు తెలిపారు.

అరెస్టు చేయించడం దుర్మార్గమైన చర్య

ప్రథమ పౌరులు ఉన్నబస్సు ని హైజాక్ చేయిస్తాడా..?

త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారు..

విశాలాంధ్ర-బత్తలపల్లి:దేశానికి పట్టుకొమ్మలు పంచాయతీ కేంద్రాలు అలాంటి పంచాయతీకి రావాల్సిన నిధులనే దొంగలించి పాలిస్తున్న జగన్మోహన్ రెడ్డికి త్వరలోనే ఏపీ ప్రజలు బుద్ధి చెబుతారని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ మండిపడ్డారు. పంచాయతీకి రావలసిన నిధులన్నీ మళ్లించడంతో వాటిని పంచాయతీలకు నిధులు వెంటనే కేటాయించాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీని ముట్టడి కార్యక్రమానికి వెళుతుంటే క్షేత్రస్థాయిలో పోలీసుల ద్వారా నోటీసులు ఇచ్చి వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధాలు చేసి అడ్డుకున్నారు. మరికొందరు బస్సుల్లో వెళుతుంటే ఆ బస్సులనే హైజాక్ చేసి ఇతర ప్రాంతాలకు మళ్లించారు. ఇలాం టి పనులు చేయడం ప్రభుత్వానికి మంచిదా.?సర్పంచులు ఏమైనా దొంగలా..? క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై గ్రామాలను అభివృద్ధి చేసే వారిపైనే పోలీసుల ద్వారా దాడులు చేయించడం సీఎం జగన్ కు మంచిది కాదని హెచ్చరించారు.ఇలాంటి దుర్మార్గమైన చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎవరిచ్చిన హక్కులని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో సర్పంచులు అభివృద్ధి కోసం అప్పులు చేసి నిధుల కోసం వేచి చూస్తున్నామన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.ఇప్పటికైనామా పంచాయతీ లకు రావాల్సిన నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.

తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల నూతన తహసిల్దార్‌గా నియమి తులైన సరస్వతి దేవిని సిపిఐ పార్టీ మండల నాయకులు మంగళవారం ముదిగుబ్బ రెవెన్యూ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఇక్కడ పని చేస్తున్న తాసిల్దార్ నాగేందర్‌ను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేయ డంతో,ఆయన స్థానంలో కడప జిల్లా కమలాపురం తాసిల్దార్ గా పనిచేస్తున్న సరస్వతి దేవిని ముదిగుబ్బ తాసిల్దార్‌గా నియమించడంతో సోమ వారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల సహాయ కార్య దర్శి తిప్పయ్య స్థానిక నాయకులు ఆదినారాయణ, వెంగ ముని ,సిపిఐ పార్టీ రైతు సంఘం కమిటీ సభ్యులు తుమ్మల చిన్నప్ప ,తదితరులు తాసిల్దార్ ను కలిసి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు తాసిల్దార్ సరస్వతితో మాట్లాడుతూ ఇటీవల రూపొందిం చిన ఓటర్ల తుది జాబితాలో అనేక అవకతవక లు ఉన్నాయని త్వరలోనే వాటిని సరిదిద్ది అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈవీఎంల స్ట్రాంగ్ రూములు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - కదిరి :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంల భద్రతా రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను కలెక్టర్ పి.అరుణ్ బాబు పరిశీలించారు.మంగళవారం పట్టణ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల సందర్శించారు.2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రతా భవనాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను పరిశీలించారు. నియోజకవర్గానికి అసెంబ్లీకి సంబంధించినభవనాలు,పార్లమెంట్‌కు సంబంధించిన భవనాలు పరిశీలిం చారు. పోలింగ్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అవసరమయ్యే భవనాలను కూడాపరిశీలించి,వాహనాలు రాకపోకల సంబంధించిన స్థలాన్ని సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి



విశాలాంధ్ర - గుడిబండ : మండల పరిధిలోని కరికెర, చిగతూర్పి, జమలబండ, తదితర గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. 2023 -24 రబీ సీజన్లో రైతులు సాగుచేసిన పంటను బుకింగ్ చేశారు.సూపర్వైజర్ చెక్కులో భాగంగా పైన తెలిపిన రైతు భరోసా కేంద్రాల్లో ఆయన సందర్శించి రైతులు సాగుచేసిన పంటపొలాలను ఆయన తనిఖీచేశారు పంటలు సాగుచేసిన ప్రతి రైతు కూడా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అదే విధంగా ఈ కేవైసీని కూడా పూర్తి చేసుకోవాల్సిందిగా ఆయన రైతులను కోరారు.రైతు భరోసా కేంద్రం అధికారులు కూడా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఈ కేవైసిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ చిగతుర్పి రైతు భరోసా కేంద్రం అధికారులు నాగవేణి,శంకర్, చస్మాభాను.మరియు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి తోనే సాధ్యమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మూడవ వార్డులో బాబు ష్యూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బీసీల కోసం పాటుపడే పార్టీ టిడిపి ఒకటేనన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు ఎక్కువ శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీయేనని, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో కులమత బేధాలు లేకుండా అందించారన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకునే నాయకుల కన్నా,కష్ట సుఖాలలో ఎల్లప్పుడు ప్రజల వెంట పోరాడుతూ పార్టీ కోసం పని చేసే నాయకుడికి మద్దతు ఇవ్వాలన్నారు. నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని, ప్రజలకు చేసిన మోసాన్ని,ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరిస్తామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోనిలి అంశాలపై ప్రజల్లో చైతన్యం చేసేందుకు కృషి చేస్తామని,రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, ఈ మేనిఫెస్టోతో జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చెన్నప్ప,వెంకట్రాముడు,యువ నాయకులు నాగరాజు, నారాయణస్వామి, రమణ, గంగాద్రి, కర్ణాటక నాగేపల్లి ఎస్సీ నాయకులు నాగరాజు,కిష్టప్ప తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశంలోనే సంక్షేమ సారథి గా ముఖ్యమంత్రి జగనన్న నిలిచిపోయారని, ఇ టువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం మనం చేసుకొన్న అదృష్టమని,సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పులేరు పంచాయతీలోని పులేరు, మరెడ్డిపల్లి,కొత్త బయన్న పల్లి, జీనం వాండ్లపల్లి గ్రామాల లో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు స్థానిక సర్పంచ్ ప్రభాకర్ రావు, ఉపసర్పంచ్ జీనవాండ్లపల్లి శ్రీనివాసులు, ఎంపిటిసి తహేరబి హైదరవల్లి, బోర్వెల్ ఈశ్వర్, సురేష్ రెడ్డి, డీలర్ కిష్టప్ప, వార్డ్ మెంబర్ ఈశ్వర్ యాదవ్, సాలెమ్మ గారి శంకరప్ప, సాయి, పురుషోత్తం, రఫీ నాగభూషణ, రాము, నరసింహులు, వెంకటాద్రి, మధు ,పవన్ కుమార్, నరసింహమూర్తి, పి. మధు, లక్ష్మీపతి, రామకృష్ణ, జి మధు, మరెడ్డి పల్లి ప్రతాప్ సింగ్,వెంకీ,గణేష్,పులేరు సురేష్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితర వైసిపి నాయకులతో కలిసి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ, ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చరణ్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని, మీ అందరి దీవెనలతో ఉషశ్రీ చరణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి మనందరి ధైర్యమని, ఎన్నికలలో ఆయన చేసిన మంచే మనల్ని గెలిపిస్తుందని, పెనుగొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఉషశ్రీ చరణ్ గెలిపించాలని కోరారు.

అందరికీ ఓటు హక్కును కల్పిస్తాం

విశాలాంధ్ర - ధర్మవరం : రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ ఓటు హక్కును కల్పిస్తామని ఆర్డిఓ వెంకటశివరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీ ప్రతినిధులతో అత్యవసర సమావేశా న్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా సార్లు సమావేశాలు జరిగిన మా సమస్యలు పరిష్కారం కాలేదని వారు వాపోయారు. పగటి బందీగా పారదర్శకంగా జరిగితే గాని సమస్యలు తీరవని వారు వాపోయారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ఇకనుంచి అటువంటి సమస్యలు ఉండవని తప్పక బిఎల్ఓ లచే పారదర్శకత్వం కూడినటువంటి విచారణను నిర్వహించి, అందరికీ న్యాయం చేకూర్చుతామని హామీ ఇచ్చారు.5/1/23 నుంచి 22/1/24 వరకు ఫారం-6 21,136, ఫారం-7 లో 15,867, ఫారం-8 లో 16,406 వచ్చిన క్లైమ్ లను పూర్తి దశలో విచారణ జరిపి కంప్యూటర్లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా వచ్చిన క్లైములను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఓటు హక్కు కల్పించే విధంగా తాము కృషి చేస్తామని తెలిపారు. మృతులు, బదిలీలు, డబుల్ ఓట్లు, తొలగింపులు వీటన్నింటి పైన పారదర్శకతో కూడిన పనులను బిఎల్వోల చేత నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల పురోభివృద్ధికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకొని ఓటును పొందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ ,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, సిబ్బంది రాజకుమార్, వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

విశాలాంధ్ర-రొళ్ళ: మండల పరిధిలోని అలువనపల్లి గ్రామంలో ఉన్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత అనే కార్యక్రమన్ని ఆర్.డి.టి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహిం చారు. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘు చిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు)అనే విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సి.డి.పి.ఓ నాగమల్లేశ్వరి హాజరై ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అమ్మాయిలు తక్కువ అబ్బాయిలు ఎక్కువ అనే భావన పక్కన పెట్టి ఇద్దరు సమానమే అని బావించి సరైన సహకారం అందించి ప్రోత్సహిస్తే ప్రతి రంగంలో అమ్మాయిలు రాణిస్తారని తెలియజేస్తూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక,శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,ఐ.సి.డి.ఎస్ సూపర్వైసర్ సన్నక్క,ఏరియా టీం లీడర్ ఓబులేసు,ఆర్.డి.టి కౌన్సెలర్ బ్రహ్మణి,ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వరప్రసాద్ సంధ్యావాణి,అంగన్వాడి కార్యకర్తలు,చిన్నారులు పాల్గొన్నారు.

కనీస అవసరాలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి హెల్పర్స్‌కు ప్రాజెక్ట్ సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రమేష్ అంగన్వా డీల సమస్యలపై మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు ప్రతి ప్రాజెక్టు సమావేశంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఐసిడిఎస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వారికి కనీసం తాగడానికి నీళ్ల సౌకర్యం, మరుగుదొడ్లు ఉన్న నీళ్లు ఉండడం లేదు పలుమార్లు సిడిపిఓ శాంత లక్ష్మికి వినతిపత్రం రూపంలో ఇచ్చిన పట్టించుకోవడం లేదు మరుగుదొడ్లు ఆఫీసులో ఉన్న బయటికి పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అధికారులకు హెచ్చరించారు. అదేవిధంగా అంగన్వాడి హెల్పర్స్ ప్రాజెక్టు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పెనుకొండ మండలం అధ్యక్షురాలు చక్రి బాయి, కార్యదర్శి మాలతి ,రొద్దం మండలం అధ్యక్షురాలు చంద్రమ్మ, కార్యదర్శి కవిత, పెడబల్లి బాబా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి భావమ్మ పాల్గొన్నారు.

పర్యావరణ విశిష్టత పై అవగాహన

విశాలాంధ్ర-అమడగూరు : స్థానిక మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు ఆ అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణ విశిష్టతపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఎఫ్ ఓ ఆర్ ఇ ఎస్ టి లో ఉన్న ప్రతి అక్షరానికి అర్థం తెలియజేస్తూ ఆహారం, ఆక్సిజన్, రేయిన్స్, ఎకో సిస్టం, సాయిల్ కన్జర్వేషన్,టెంపరేచర్ బ్యాలెన్స్, ఫారెస్ట్ అందజేస్తుంది అని స్పష్టంగా విద్యార్థులకు తెలియజే శారు.పర్యావరణంలో ఇవి ఎంతో ప్రాముఖ్యమైనవని వీటిని తిరిగి ఇవ్వకపోతే వాతావరణంలో జరిగే పరిణామాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. రుణం తీరుతుందని తెలియజేశారు. అనంతరం పర్యావరణ పత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన,టిడిపి పొత్తుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం: జనసేన టిడిపి పొత్తుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షులు తెలిపారు.. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణ టిడిపి ప్రచార కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 39 వ వార్డులోని రాంనగర్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటా తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదేళ్లు గడుస్తున్న నాసి రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు దుయ్యబట్టారు. అంతేకాకుండా పట్టణంలో చేనేత వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉండడం వల్లనే చేనేత పరిశ్రమ కనుమరుగు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం అందించే నేతన్న నేస్తం పథకం వైసీపీ అనుచరులకు ఇచ్చారే తప్ప, అర్హులైన చేనేతలకు మొండి చేయి చూపడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి షరీఫ్ ,అశోక్, మాధవరెడ్డి, గోసల శ్రీరాములు, అంబటి సనత్, బోయ రవిచంద్ర, మారుతి స్వామి, భీమనేని ప్రసాద్ నాయుడు, జిలకర శీన, కొత్తపేట ఆది, మాదన సుబ్బయ్య ,సంజీవులు, అత్తర్ రహీం భాషా తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన మదర్ ఎలిజిబెత్కు నివాళులు అర్పించిన టిడిపి నాయకులు... పేదవాళ్ల కుటుంబంలో ఉన్నటువంటి బిడ్డలను అతి తక్కువ ఫీజుతో తాను స్థాపించిన జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వందలాది మందికి విద్యను అభ్యసించి, నేడు ఉన్నత ఉద్యోగులలో స్థిరపడిన వారి గురువు ఎలిజిబెత్ (94) మృతి చెందడం పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు మృతదేహం వద్ద నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

సామాజిక తనిఖీ లో 52 వేలు రికవరీ

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం, పంచాయతి రాజ్ శాఖ, సర్వశిక్షా అభియాన్ పథకం ద్వారా దాదాపు 7కోట్లు రూపాయలు పనులు చేశారు.ఈ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించిన సిబ్బంది రికార్డులు సరిగా లేని కారణంగా దాదాపు 52వేలు రూపాయలు జరిమానా విధించారు.ఈ క్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజల సమక్షంలో సామాజిక తనిఖీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బంగారమ్మ,పిడి విజయేంద్రప్రసాద్,డివిఓ రమణారెడ్డి,ఎపిఓ భార్గవి, ఈసీ లక్ష్మానాయక్,ఎస్ఆర్పి కాంతయ్య, టీఎలు కాచికుంట వెంకటేష్, దాస్,మారేగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి పాఠశాల వ్యవస్థాపకురాలు మదర్ ఎలిజిబెత్ మృతి..పలువురు సంతాపం

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలో గత ఐదు దశాబ్దాలుగా వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందించిన జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపకురాలు మదర్ ఎలిజిబెత్ (94) మృతి చెందారు.వీరి మృతి పట్ల పలువురు సంతాపం తెలుపుతూ పార్థీవదేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని పేద కుటుం బాల పిల్లలకు అతి తక్కువ ఫీజుతో ఎంతోమందికి ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్పించి, ఆ విద్యార్థులు ఐఏఎస్ ఐపీఎస్సులుగా తీర్చిదిద్దిన ఘనత మదర్ ఎలిజిబెత్‌కి దక్కిందీ.ధర్మవరం పట్టణంలో గల ప్రైవేట్ విద్యాసం స్థలన్నింటికీ మదర్ ఎలిజిబెత్ స్ఫూర్తి ప్రదాతగా ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది. వీరు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఎలిజిబెత్ మరణం పట్టణానికి తీరని లోటు.ప్రస్తుత జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అడ్మిషన్స్ రెవరెండ్ సిస్టర్ ఝాన్సీ, ఆర్ సి ఎం చర్చ్ రెవరెండ్ ఫాదర్ ఏసల జోసెఫ్, ఇతర గురువులు జీవన్ జ్యోతి సిస్టర్స్ బృందము, మటకన్యలు, క్రైస్తవ విశ్వాసు లు, పాఠశాల అధ్యాపకులు, బోధనేతర బృందం ఎలిజిబెత్కు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ నివాళు లర్పించారు. వేలాదిమంది వారి స్వగృహానికి చేరుకొని ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు

స్మగ్లర్ల దాడిలో కానిస్టేబుల్ బిల్లే గణేష్ మృతి

విశాలాంధ్ర-ధర్మవరం : తిరుపతి సమీపంలో మంగళవారం తెల్లవారు జామున ఎర్రచందనం స్మగ్లర్ల చేసిన దాడిలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి గుట్ట కిందపల్లికి చెందిన బిల్లేగణేష్ అనే 14వ బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ మృతి చెందారు. విధులలో భాగంగా ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోవడానికి వెళ్లిన వీరు వాహనాలను తనిఖీ చేస్తుండగా బిల్లే గణేష్ను ఎర్రచందనం స్మగ్లర్ వాహనం ఢీకొనడంతో మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. గుట్ట కింద పల్లి విషాద ఛాయలో మునిగిపోయింది. అతి చిన్న వయసులోనే ఇలా మృతి చెందుతాడని అనుకూలదని బంధువులు బోరున విలపించారు. తదుపరి పోలీసులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : నూతన ఆర్డీవో వెంకట శివరాంరెడ్డి కు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం తాలూకా జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తిరుపాల్ తాలూకా అధ్యక్షులు సాయిప్రకాష్ కోశాధికారి వరప్రసాద్‌తోపాటు దీప తదితరులు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఆర్డిఓకు విన్నవించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల యూనియన్ కు మాజీ ఎమ్మెల్యే విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం : ఆశా వర్కర్ల యూనియన్‌కు మాజీ ఎమ్మెల్యే గోను గుంట్ల సూర్యనారాయణ మరో మారు తన ఉదా రతను చాటుకు న్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ కు తన వంతుగా 50వేల రూపాయల విరాళాన్ని అందించారు. అనంతరం గోనుగుంట్ల సూర్యనా రాయణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టిన ఆశా వర్కర్లు ఆందోళన ఉధృతం చేయడంలో భాగంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టా రాణి విషయం తెలుసుకున్న తాను ఈ ఆందోళన కార్యక్రమాలకు ఖర్చులకోసం విరాళాన్ని అందించినట్లు వారు తెలిపారు.ఆశా వర్కర్లయూనియన్‌నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉద్యమాలను ప్రభుత్వం అణిచివేయలేదు..

విశాలాంధ్ర - ధర్మవరం : కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా, చర్చలకు పిలవకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఉద్యమాలను అణిచి వేసే ప్రయత్నం చేయడం, పోలీసులతో ముందస్తుగా అరెస్టు చర్యలు దారుణమని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె సందర్భంగా మంత్రివర్గం ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు జీవో ల రూపంలో ఇవ్వనందున మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందర మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్మిక సంఘం పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ సమాచారాన్ని అందుకున్న ప్రభుత్వం పోలీసులను ఉసుగలుపుతో కార్మిక నాయకు లైన ఎం. బాబు, బి. ప్రసాదులను తెల్లవారుజామునే ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి, స్టేషన్కు తరలించడం దారుణమని తెలిపారు. ఇది దుర్మార్గమైన చర్య అని తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు గా పరిగి కార్తీక్

విశాలాంధ్ర - పరిగి : తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయినటువంటి తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా నియోజకవర్గ పరిధిలోని పరిగి మండలానికి చెందిన కార్తీకను నియమిస్తూ నియామక పత్రాన్ని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి కార్తీక్ కు అందజేశారు. సందర్భంగా బి కే పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆశయాల కోసం పనిచేస్తూ, పార్టీ బలోపేతం చేయడానికి మీ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా నియమింపబడ్డ కార్తిక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ జెడ్పిటిసి శరత్ చంద్ర రెడ్డి, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 07, ఫిబ్రవరి 2024

పంట నమోదు పరిశీలన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని మంగళవారం రాయదుర్గం వ్యవసాయ ఏడిఏ లక్ష్మనాయక్ పరిశీలించారు. మండలంలోని ఉంతకల్లు, హరేసముద్రం, గోవిందవాడ గ్రామాల శివారులోని పంట పొలాల్లో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పంట నమోదు వేగం పెంచాలని ఏడిఏ సిబ్బందితో అన్నారు. రైతులు రబీ సీజన్లో సాగుచేసిన నమోదు చేయించుకోవాలని అన్నారు. బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా 6260 ఎకరాలలో ఈ కేవైసీ నమోదయిందని 92% శాతం పూర్తయినట్లు ఏడీఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం టెక్నికల్ ఏవో అహ్మద్ భాషా, బొమ్మనహాల్ ఏఓ సాయికుమార్, సిబ్బంది వీరాంజనేయులు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

'సిద్ధం' సభకు భారీగా తరలి రండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈనెల 11వ తేదీ రాప్తాడు వద్ద నిర్వహించే 'సిద్ధం' ఎన్నికల సమర శంఖారావం సభను విజయవంతానికి వైఎస్సార్ సీపీ శ్రేణులంతా కదలిరావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండలో దేవాంగ కల్యాణ మండపంలో నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాప్తాడులో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యే సభకు ప్రతి గ్రామం నుంచీ వేలాదిగా తరలి రావాలన్నారు. సీఎం జగన్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు అభివృద్ధికి పెద్దపేట వేశారని వివరించారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి పథకంలోను మానవత్వం ఉందని, ప్రతి గుండె జగనన్న సభకు రావాలని ఎదురు చేస్తోందని వివరించారు. ప్రతి పథకాన్ని ఇంటింటికీ చేర్చారని, ఓటు అడిగే దమ్ము, ధైర్యం జగనన్న సైన్యానికే దక్కుతుందని చెప్పాడు. జగనన్నను రెండోసారి సీఎం అయ్యే వరకూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. సమావేశంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అనంతపురం జిల్లా అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ కమలపాడు రాజశేఖర్ రెడ్డి మృతికి వైస్సార్సీపీ నేతలు మౌనం పాటించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో పబ్లిక్ పర్పస్ స్థలాలు, దేవాలయాలకు చెందిన భూములును కొంతమంది వ్యక్తులు పబ్లిక్ గా కబ్జా చేసుకుని స్వాధీనం చేసుకుంటున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం బాధాకంమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, ఉరవకొండ మండల కార్యదర్శి మధుసూదన్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు అన్యాక్రాంతమవుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు.కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వ స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేకసార్లు పోరాటాలు నిర్వహించడం జరిగిందని పోరాటాలు చేసిన వారిపై అక్రమ కేసులు బనాయించిన ప్రభుత్వం మరియు అధికారులు కొంతమంది వ్యక్తులు విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తుంటే ఎందుకు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ప్రశ్నిరారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు అన్నింటిని కూడా వెంటనే స్వాధీనం చేసుకోవాలని అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి..

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిషత్ డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ముఖ్య ఉద్దేశం వృత్తి పనులు చేసుకుంటున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పథకంఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 రకాలైన కుల వృత్తుల వారిని గుర్తించినట్లు చెప్పారు. ఇందులో 3 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయము ఉంటుందని, వడ్డీ 5 శాతం మాత్రమే ఉంటుందన్నారు. అర్హత గల వారంతా విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఔత్సహికులకు వారివారి నైపుణ్యాన్ని గుర్తించి తగు శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ అవగాహనా కార్యాక్రమాన్ని నిర్వహించిన యం.ఎస్.యం.ఇ డిఐ అసిస్టెంట్ డైరెక్టర్ డి.వి.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ పథకానికి 13 వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారని మరియు ఈ పథకం 2028 వ సంవత్సరము వరకు కొనసాగుతుందన్నారు. కావున జిల్లాలోని 18 రకాల చేతి వృత్తులవారు మరియు అర్హులు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బి.సి. కార్పొరేషన్, బ్యాంకు సిబ్బంది, జిల్లా పరిశ్రమల శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆశ డే అవగాహన సదస్సు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఆశ డే కు. అనంతపురం అర్బన్ యూ పి హెఛ్ సి మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు హాజరయ్యారు. ఆశ డే కు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రీజినల్ డైరెక్టర్ డా.అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టి. ఆరోగ్య కారెక్రమాలు ప్రజల వద్దకు తీసుకుపోవడం. లో ఆశలు. ముందువరసలో ఉండాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ,, ఆశ ఎజెండా,, ఆశ సర్వీసెస్ గురించి తెలియజేశారు. ఈ ఆశ యాప్ సర్వీసెస్ కు సంబందించి అశాల కు అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ పి యుగంధర్ మాట్లాడుతూ ఈ ఆశ యాప్ ఆన్లైన్ సేవలపై అవగాహన పెంచుకోవాలని, అల్ ఇండికేటర్స్, హెచ్ బి ఎన్ సి , హెచ్ బి వై సి , ఈసీ కపుల్ , ఐ ఎఫ్ ఐ సిరప్ , విటమిన్ ,-ఏ సర్వీసెస్ గురించి ఆశలకు, ఏ యన్ యంలకు మెడికల్ ఆఫీసర్స్ కు, పి పి టి ద్వారా క్షుణ్ణంగా వివరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందించే అన్ని రకాల ఆరోగ్య సేవలను ప్రభుత్వం రూపొందించిన ఈ ఆశ యాప్ అప్లికేషన్ లో ఆన్లైన్లో ఆశా వర్కర్స్ నమోదు చేయాలన్నారు. ఈ ఆశ యాప్ నమోదు కార్యక్రమం పై ఆశల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు, గర్భిణీలు, బాలింతలు చిన్నారులు చేయు చిన్నారుల టీకా లు సాధారణ ఆరోగ్య వివరాలు సమగ్ర సమాచారంతోఈ ఆశ యాప్ లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయసిబ్బంది లక్ష్మణ్ హేమలత, శ్రీరాములు మెడికల్ ఆఫీసర్స్,ఆశ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

యాడికిలో పర్యటించిన హర్షవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని 8 వ వార్డు, నారాయణస్వామి కాలనీలో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమస్యలు తెలుసు కొంటు వారి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతు రాష్ట్ర సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల అమలు రాష్ట్రంలో బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి బాసటగా నిలిచిందని, జగన్ మోహన్ రెడ్డి నే మనం మళ్లీ ముఖ్య మంత్రిగా చేసుకోవాలని పిలిపునించారు. అదేవిధంగా దివ్యాంగురాలైన లావులూడి మోహన్ నాయుడు కుమార్తె కి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసిపి సీనియర్ నాయకులు బాలా రమేష్,మాజీం జడ్పీటీసీ వెంకటరా మిరెడ్డి,బ్రహ్మానంద రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కొట్టే వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి వడ్డే రామాంజనేయులు పఠాన్ ఫరూక్, వైసిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐ కి బీజేపీ నాయకుల ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి: మండల నూతన సీఐ నాగార్జున రెడ్డికి బిజెపి మండల నాయకులు మంగళవారం పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటం గుర్తుగా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్, జిల్లా కార్యదర్శి పండు లక్ష్మి దేవి, యాడికి మండల అధ్యక్షుడు చింత చౌడయ్య, చేనేత అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షులు జయరాముడు, రాజశేఖర్, రఘురాచారి, కార్యదర్శులు రామకృష్ణ, సుధాకర్, నరసింహ, శంకర్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు రంగస్వామి, కిషన్ మోక్ష శివ కుమార్, బిజెపి నాయకులు లడ్డు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర పట్టణ సీఐ మనోహర్ ను సన్మానించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - అగళి : మడకశిర పట్టణ సీఐగా మనోహర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ నాయకులతో కలిసి సిఐ మనోహర్ ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మనోహర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా గుట్కా పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఆర్ వి గుప్తా సత్య జిల్లా టీచర్ సెల్ కన్వీన ర్ లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు సతీష్ కుమార్ జిల్లా మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బరాయుడు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మతం లక్ష్మీనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు సురేష్ ఇంజనీర్ బుజ్జీ రెడ్డి పెన్నప్ప తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి కుమారునికి పరామర్శ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువుకు చెందిన మాజీ జడ్పిటిసి గఫార్, కుమారుడు రఫీ, ఇటీవలే గుండెపోటుకు గురై సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్సలు నిర్వహించుకొని నివాసంలో ఉండగా. సత్యసాయి జిల్లా టీడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆయన పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ధైర్యంగా ఉండి త్వరగా కోలుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కృష్ణ, వెంకటరాముడు ,చెన్నప్ప, రమణ ,తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లిలో విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రాప్తాడు: శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు శ్రీ రేణుకా యల్లమ్మ దేవి విగ్రహ గోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించ నున్నట్లు గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. 12వ తేదీ గంగ పూజా దీపారాధన మహాగణపతి పూజ గ్రామంలో శ్రీ అమ్మవారి భజనలతో బ్రహ్మోత్సవం జరుగుతుందన్నారు. 13వ తేదీన వివిధ రకాల పూజలు జరుగుతాయన్నారు 14వ తేదీన ఉదయం నాలుగు నుంచి ఐదు గంటల లోపల ప్రాణ ప్రతిష్ట, కళాహోమం, ప్రతిష్టాంగ హోమం, తదితర పూజలు చేసి కలశోధక దేవాలయ సహిత దేవత అభిషేక అర్చనాలంకారములు, మహా నివేదన, మహా మంగళ హారతి, అగ్నిప్రదక్షిణ, తీర్థ ప్రసాద వినియోగం, ఆశీర్వచనం, రక్షాధారణ, యజ్ఞఫల సమర్పణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఘనంగా కొల్లాపూరి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాలు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కోడిపల్లి గ్రామం లో మంగళవారం కొల్లాపూరి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చారిత్రాత్మక ప్రదేశంగా వెలుగొందిన రత్నగిరి గ్రామం లో వెలసిన కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారిని సోమవారం సాయంత్రం ఊరేగింపు గా కోడి పల్లి గ్రామానికి తీసుకొచ్చి పట్టంగా కూర్చోపెట్టి వివిధ పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మంగళవారం జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మంగళవారం మహిళలు భక్తిశ్రద్దలతో బియ్యం పిండి తో చేసిన చెలిమిడిని జ్యోతులుగా చేసుకొని గ్రామం నుంచి మేళతాళాలతో వాయిద్యాల నడుమ ఊరేగింపు గా తీసుకువచ్చి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి జ్యోతులను అర్పించారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేపట్టారు. అనంతరం ఈ మహోత్సవంలో పాల్గొన్న బంధువులకు భక్తులకు గ్రామ ప్రజలు ఇళ్లలో విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

మహిళలకు చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన అవసరం

విశాలాంధ్ర-పెనుకొండ: మహిళలకు చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన అవసరం అని పెనుకొండ ఏ జి పి భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలోని సమావేశ భవనంలో నిర్వహించిన అంగన్వాడి హెల్పర్ల ,టీచర్ల , సమావేశానికి సిడిపిఓ శాంత లక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఏ జి పి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల యొక్క హక్కులను గురించి వివరించారు.మహిళలకు చట్టాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా డిఎస్పి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ సబ్ డివిజన్ పోలీసు అధికారి బాజి జాన్ సైదాని మంగళవారం డిఎస్పి కార్యాలయం నందు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, పెనుకొండ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, బికె పార్థసారథి మరియు నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు రవి శంకర్, చిన్న వెంకటరాముడు కేశవయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, హుజూర్, రాష్ట్ర ఆరె కటిక సాధికార సభ్యులు ఖన్నా, జావిద్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలానికి చెందిన కార్తీక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం అందజేసిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి తెలుగుదేశం పార్టీ ఆశయాల కోసం పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు మీ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, కేశవయ్య, చిన్న వెంకట రాముడు, సర్పంచ్ శ్రీనివాసులు, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పాలడుగు చంద్ర, సుబ్బరాయుడు శరత్ చంద్ర రెడ్డి, శివరాజ్, నాగప్ప, తిప్పన్న, నరసింహులు షబ్బీర్,మంజునాథ్, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు కుటుంబాలను గుర్తుంచుకోవాలి

విశాలాంధ్ర-తనకల్లు: రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి వాహనదారుడు తమ కుటుంబాలను గుర్తుంచుకొని అప్రమత్తంగా వాహనాల నడపాలని కదిరి ఆర్టిఏ వరప్రసాద్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో వాహందారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం లేవగానే ప్రతి వాహనదారుడు వాహన కండిషన్ను తనిఖీ చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరములు నిండిన తర్వాత లైసెన్సులు మంజూరు చేస్తామని మైనర్లు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. రోడ్డుపై అనుకోకుండా జరిగే ప్రమాదాలను పసిగట్టే అప్రమత్తత అవసరం అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాహనదారులకు లైసెన్స్ లేకుంటే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి అన్నారు. ప్రాణం చాలా విలువైనదని మన వల్ల జరిగే పొరపాట్లకు ఎదుటి వాహనదారునితోపాటు వారి కుటుంబాలు మన కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలను ఇతన ఇతర వాహనదారులకు వివరించి అందరికి అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, వాహనదారులు భాస్కర్ రెడ్డి, గయాజ్ గంగాధర, శ్రీరాములు, లచ్చప్ప, వెంకటరమణ, ఖాదర్ బాషా, చింతలప్ప గంగన్న తోబాటు వాహనదారులు పాల్గొన్నారు.

యువ నాయకుడు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో చరణ్ రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-గోరంట్ల: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పోలేరు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డికి పుల్లేరు గ్రామంలో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా పుల్లేరు పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులేరు గ్రామానికి చేరుకోగానే బాణాసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ, గజమాలతో ఘనంగా సత్కరించారు,అదేవిధంగా మండల వైసీపీ నాయకులతో కలిసి ఇంటికి వెళ్లి తేనేటి విందును స్వీకరించారు, ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి తాము సైనికుల్లా పనిచేస్తున్నామని, అదేవిధంగా పెనుగొండ కోటపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి యువత తీవ్రంగా కృషి చేస్తున్నామని తప్పనిసరిగా భారీ మెజార్టీతో మా ఇంటి ఆడపడుచు గా ఉషశ్రీ చరన్ ను తప్పనిసరిగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ పివి శివారెడ్డి, హరినాథ్ రెడ్డి ,మండల కన్వీనర్, లక్ష్మీనరసప్ప, సురేష్ రెడ్డి తో పాటు నర్సిరెడ్డి, ప్రతాప్ సింగ్, వెంకటేష్, గంగాధర్, రసూల్ సాబ్, నజీరుద్దీన్, సురేంద్ర, హరీష్, శివప్రసాద్, మహేష్, హైదర్ వలీ, జనార్ధన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం నూతన ఎంపీడీవో గా, జి. వెంకటేశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇతను నంద్యాల జిల్లా ఆవుకు మండలం నుంచి విచ్చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నాగేంద్ర కుమార్, కర్నూలు జిల్లా ఆలూరు కు ట్రాన్స్ఫర్ అయ్యారు.

వైసిపి ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకుల

విశాలాంధ్ర-కొత్తచెరువు: హిందూపురం వైసిపి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను, వైసీపీ నాయకుడు పాదయాత్ర వాల్మీకి శంకర్, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయలు, మీరు ఆమెను కలిసి కొత్తచెరువులో జరిగే శుభకార్యానికి హాజరుకావాలని ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామనివారు ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు లేపాక్షి కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-లేపాక్షి : బుధవారం ఉదయం విజయవాడకు లేపాక్షి కాంగ్రెస్ నాయకుల పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లడం జరుగుతుందని జరుగుతుందని లేపాక్షి కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు సదురుద్దీన్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనకు హిందూపురం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకోవడానికి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆశీస్సులతో వెళుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అయితే ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని భవిష్యత్తులో కూడా గ్రామీణ స్థాయి నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో విజయం దిశగా ప్రయాణిస్తామన్నారు. షర్మిలమ్మ రాకతో ఆంధ్రప్రదేశ్లో రాజన్న పాలన తేవాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున పార్టీని ముందుకు నడిపేది సిద్ధమయ్యామని ఆయన పేర్కొన్నారు. హిందూపురంలో సీనియర్ నాయకులకు పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - యాడికి : మండలంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో మంగళవారం బోయ రెడ్డి పల్లెకి చెందిన బాల గుర్రప్ప మనవరాలు లక్ష్మీ ప్రియాంక 5వ పుట్టినరోజు సందర్భంగా నాన్న మినీ బ్యాంక్ బాలగురు ప్రసాద్, అమ్మ ఈశ్వ రమ్మ, అన్న గురుకృష్ణ వీరి కుటుంబం అగాపే ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు. ఆశ్రమంలోని వారంతా చిన్న బిడ్డను నిండు నూరేళ్లు సంతో షంగా ఉండాలని దీవించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.